RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారిగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి174 పేజీలు 04మంగళవారం09 డిసెంబర్2025

## జీహెచ్ఎంసీ 300 వార్డులు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీ-క్యూర్) వరకు విస్తరించిన జీహెచ్ఎంసీని 300 వార్డులుగా పునర్ నిర్ధారించారు.ఔటర్ రింగ్ రోడ్డు లోపల, అవల ఉన్న 20 మునిసిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ గత బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో టీ-క్యూర్ వరకు జీహెచ్ఎంసీ పునర్విభజనపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేశారు. 300 వార్డుల ఏర్పాటుతో వార్డుకు ఒకరు చొప్పున 300 మంది కార్పొరేటర్లుగా ఎన్నిక కానున్నారు.

## మావోయిస్టు అగ్రనేత లొంగుబాటు

మన సాక్షి గొంతుక డెస్క్ మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు రామ్‌ధేర్ రాజ్ సోమవారం లొంగిపోయారు. రామ్‌ధేర్‌తో పాటు మరో 12మంది సాయుధ మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవ్ ముందు లొంగిపోయారు.రామ్‌ధేర్ ఎంఎంసీ జోన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు.









## తెలుగులో కొత్త ఓటీటీ యాప్

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ పార్క్ హాయత్‌లో ఓ ఈవెంట్ నిర్వహించి అధికారికంగా 'చాయ్ షాట్స్'పేరుతో భారతదేశంలోనే తొలి ప్రాంతీయ షార్ట్-సిరీస్ ప్లాట్‌ఫార్మ్, యాప్‌ను లాంచ్ చేశారు. ఈ వేడుకకు రానా దగ్గుబాటి, మైత్రీ మూవీ మేకర్స్ రవి వంటి సెలబ్రిటీస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# తొలి రోజే భారీ పెట్టుబడులు..




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్, తొలిరోజే సిక్స్.. రూ. లక్ష కోట్ల పెట్టబడికి 'ట్రంప్' కంపెనీ రెడీ నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకని తెలయిగాణ రాష్ట్రం ముయిదుకెళ్తోయిదని గముర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.మాది.. స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం అన్నారు.ట్రయిప్ మీడియా టొక్నాలజీస్ సయిస్థ వచ్చే పదేళ్లలో రూ. లక్ష కోట్లు మొుట్టుబుడులు మొుట్టనున్నట్లు ప్రుకటియిచియిది. ఈ మేురకు ఆ సయిస్థ ట్రయిప్ మీుడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పోరేషన్ డైరెక్టర్ ఎరిక్ ప్రకటియిచారు. మరోమైుపు అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ సయిస్థ కూడా రూ. 25 వేల కోట్లతో గ్రీన్ డేటా సెయిటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకిటయిచియిది. కాగా ఈ సదుస్సుకు 44 దేశాల నుయిచి 154 మంది ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన ఈ సదుస్సును తెులయిగాణ గముర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాయిఛనయిగా ప్రారయిభియిచారు. తెలయిగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరియిచారు. సీఎం రేవయిత్‌రెడ్డి, కేంద్ర మయిత్రి కిషన్‌ుడ్డి, ఉపముుఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సుీనీునుటుుడు నాగార్జున తదితర ప్రముఖులు హాజరయ్యారు.



## ఫ్యూచర్ సిటీలో జూ పార్క్..

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖేష్ అంబానీకి చెందిన వంతరా జూ నిర్వాహకులతో తెలంగాణ ప్రభుత్వం పరస్పర అవగాహన ఒప్పందంకుదుర్చుకుంది. కొత్త జూ రూపకల్పన, సాంకేతిక సూచనలు, అంతర్జాతీయ బెస్ట్ ప్రాక్టీసులపై మార్గదర్శకత్వం అందించే దిశగా సోమవారం (డిసెంబర్ 08) సీఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం కుదిరింది.వంతారా జూ ప్రపంచ స్థాయి జంతు సంరక్షణ, పునరావాసం, శాస్త్రీయ నిర్వహణలో ప్రసిద్ధిపొందిన సంస్థ. అక్కడ అమలు చేస్తున్న వివిధ నమూనాలను తెలంగాణలో ప్రతిపాదిత కొత్త జూ కోసం ఉపయోగించాలనే ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదిరింది

# ఎన్నికలు శాంతియుతంగా సాగాలని

## సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ అధికారుల హెచ్చరిక

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (09 నవంబర్ 2025): తెలంగాణ లోని 2025 సంవత్సరం గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు కాపాడటం, ప్రజలు తన అభిప్రాయాన్ని అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు కోమురవెల్లి పోలీస్ స్టేషన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో, ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే అవకాశం ఉన్న, పూర్వంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ 52 వ్యక్తులను గుర్తించి, 126 %దీచీూా% సెక్షన్ల ప్రకారం బైండ్ఓవర్ చర్యలు చేపట్టారు. %ూనూ% కోమురవెల్లి పోలీస్ స్టేషన్ తోట మహేష్ పేర్కొన్న వివరాలు ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు ముప్పు కలిగించే అవకాశం ఉన్న 52 మంది రౌడీషీటర్లు, సమస్యాత్మక వ్యక్తులపై బైండ్ ఓవర్ నోటీసులు ఇస్తూ, తహసీల్దార్ సమక్షంలో బాండ్లు తీసుకున్నారు. ఎవరైనా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే ప్రయత్నం చేస్తే లేదా వివాదాలు సృష్టించినట్లయితే, వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి వాతావరణం కొనసాగించేందుకు పటిష్టమైన బందోబస్తు చర్యలు, మొబైల్ పేట్రోలింగ్, ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు ఎన్నికల సమయంలో ఏవైనా బెదిరింపులు, మద్యం / డబ్బు పంపిణీ వంటి అక్రమ కార్యకలాపాలు గమనించిన పక్షంలో వెంటనే కోమురవెల్లి పోలీస్ స్టేషన్ (ఫోన్:8712667475) లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.






# రైతులకు అవగాహన

## కల్పించిన వ్యవసాయ అధికారి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు.వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు.ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ మరియు 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు.భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు.సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు.అనంతరం మధిర,ఖమ్మంపాడు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి,ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కనకం సాయిదీక్షిత్,వ్యవసాయ విస్తరణ అధికారులు సుష్మ రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాలను విజయవంతం చేయండి

గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక రామగుండం నియోజకవర్గ.ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్ళండి.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో సిపిఐ పోటీ చేస్తుంది.సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రామగుండంలోని అన్ని డివిజన్లలో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. సోమవారం స్థానిక భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ రామగుండం నగర సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లలో ఉన్న సమస్యలను తీసుకొని ఆయా డివిజన్లలోని ప్రజలను కలుపుకొని పోరాటాలు నిర్వహించాలని తద్వారా రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజల ఆదరణ లభిస్తుందని, ఆ దిశగా సిపిఐ ముందుకు సాగాలని అన్నారు అదేవిధంగా భారతదేశంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని నుండి అధిక సంఖ్యలో క్యాడర్ తరలి రావాలని ఆయన కోరారు.ఖమ్మంలో జరిగే ఉత్సవాలకు దాదాపు 42 దేశాల కమ్యూనిస్టు యువకులు యువకులు యోధులు హాజరుకానున్నారని ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం అవుతుందని భారత దేశంలో కూడా అన్ని కమ్యూనిస్టు పార్టీలో ఏకమై ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మావోయిస్ట్ పార్టీపై సాగిస్తున్న దమనకాండను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, కామ్రేడ్ గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్, యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరేల్లి పోషం తదితరులు మాట్లాడారు. అనంతరం నూతనంగా 15 మంది నగర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు కామ్రేడ్ మడికొండ ఓదెమ్మ,మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్,అసల రమ శనిగరపు చంద్రశేఖర్,మార్కాపురి సూర్య, రేణుకుంట్ల ప్రీతం, సంకె అశోక్, సిరిసిల్ల మల్లేష్, గంగారాపు చంద్రయ్య,పడాల కనక రాజ్,దుబాసి రేణుక, అబ్దుల్ కరీం, ఎర్రల రాజయ్య, గోడిసెల నరేష్, ఏం ఏ గౌస్,ఉప్పులేటి తిరుపతి,జగన్, అసాల నవీన్, శివ,సుధీర్,భూమయ్య, సాగర్,నాని రెడపాక లక్ష్మణ్ , జెర్రిపోతుల దేవయ్య,జీవన్ తదితరులు పాల్గొన్నారు




# శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగాన్ని దర్శించుకున్న

## టాలీవుడ్ డైరెక్టర్ వెంకటేష్రెబ్బ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెదిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం టాలీవుడ్ డైరెక్టర్ వెంకటేష్ రెబ్బ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, అర్చకులు ప్రమోద్, డైరెక్టర్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మహిమగల లింగాన్ని దర్శించుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని డైరెక్టర్ అన్నారు. ప్రస్తుతం శ్రీకాంత్ హీరోగా నటిస్తున్న మరణమృదంగం సినిమా చిత్రీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. మరల సమయం చూసుకొని శివాలయానికి వస్తానని తెలియజేశారు.







# ముప్పై ఐదుఏండ్ల నుండి కార్మికులకు కర్షకులకు అండగా కౌశిక్ హరి నేత

రామగుండం పట్టణం. మన సాక్షి గొంతుకరామగుండం.బి. ఆర్. ఎస్. రాష్ట్ర నాయకుడు కౌశిక్ హరి గత ముప్పై ఐదు ఏండ్ల నుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని ఎన్. టి. పి. సి. సింగరేణి, కేషోరం, సిమెంట్, ఆర్. ఎఫ్. సి. ఎల్, ఇండస్ట్రీస్ లలోని కార్మికుల, కర్షకుల సంక్షేమ సంఘాలకు, లేబర్ యూనియన్ లకు అండగా ఉంటు వారి సంక్షేమం కోసం శాంతియుత ధర్నాలు, ర్యాలీలు చేస్తూ వారి డిమాండ్లు నెరవేరవరకు పోరాటాలు చేస్తూ పలు కార్మిక సంఘాలకు అండగా ఉంటున్నారు.ఈ సందర్భంగా సోమవారం నాడు హెచ్. పి. ఇందన డిపో ట్యాంకర్ డ్రైవర్ల యజమానుల చర్చల్లో పాల్గొని కుందనపల్లి హెచ్. పి. ఇందన డిపో లోని ట్యాంకర్ డ్రైవర్ల, క్లినర్ల జీతాలు పెంచాలని డిమాండ్ చేసారు. గతం లో వారు కౌశిక్ హరిని కలిసి వారి సమస్యలు తెలియజేసినట్లు ఆయన గుర్తు చేసారు. ట్యాంకర్ యజమానులను పిలిపించి ట్యాంకర్ డ్రైవర్ల, క్లినర్ల పలు సమస్యలను, జీతాల పెంపు గురించి చర్చించడం జరిగింది. కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకపోతే న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉండి న్యాయ, శాంతి ధర్నాలు చేస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో బి. ఆర్. ఎస్. రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి తో పాటు మద్దికుంట్ల శంకర్, నిమ్మ రాజుల రవి, నెరవట్ల సతీష్, ఎం. డి. ఇన్నస్ తో పాటు ట్యాంకర్ డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు..




# ఆలయ నిర్మాణానికిఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిరామచంద్రాపురం గ్రామంలో శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పైస కిష్టమ్మ బాలయ్య దంపతుల , కుమారులు పైస మల్లయ్య పైస నాగరాజు, శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయమునకు 10116=00 పదివేల నూట పద హారు రూపాయలు విరాళముగా ఇవ్వనైనది ఇట్టి కార్యక్రమంలో బక్కర సిద్దయ్య, ఆముదాల మల్లారెడ్డి, నాచగోని సిద్దేశ్వర్, సుంకే కనకయ్య, ఆముదాల మోహన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి, కొన్నే బాలరాజు, మోకు శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి అంజయ్య ,గొట్టే చంద్రమౌళి, చొప్పరి మల్లయ్య, నాచగోని ప్రభాకర్ ,గొలుసుల కనకయ్య, వేములవాడ చంద్రమౌళి, ఒగ్గు ఆంజనేయులు, నల్ల శ్రీకాంత్ రెడ్డి, బుల్లె సత్తయ్య, సుంకరి రవి, పైస అద్విత్, పైస అభిరామ్, పైస చరణ్ తేజ్, తదితరులుపాల్గొన్నారు



# వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించండి ధనుంజయ నాయుడు

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 8 హైదరాబాద్ నేరేడుచర్ల పాలకవీడు మండలాల్లో సిపిఐ -సిపిఎం పార్టీల తరపున సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లుగా పోటీ చేస్తున్న వారికి ఓటర్లు అండగా నిలబడి వారిని గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్యులతో కలిసి పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ....అధికారం ఉన్నా లేకపోయినా, ఏ పార్టీ వారు కేంద్రంలో మరియు రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజలకు అవసరమైనప్పుడు ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సి వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడేది కమ్యూనిస్టులు అనే విషయం లోక విదితమేనని, ఈనాడు దేశ పౌరులు అనుభవించే ప్రతి సౌలభ్యంచేసి ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని ఉద్యమాలు చేస్తున్నామని కచ్చితంగా సాధించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.వ్యవసాయానికి ఇన్పుట్ సబ్సిడీ కావాలి ఉద్యమం చేసిన ఫలితంగానే రైతు భరోసా పథకం రాష్ట్రంలో అమలవుతుందని, అయితే ఇంకా సాధించుకోవాల్సినవి చాలా ఉన్నాయని ముఖ్యంగా దేశ ప్రజలందరికీ ఉచిత విద్య ఉచిత వైద్యం ఉచిత న్యాయం అందుబాటులోకి రావాలని అప్పుడే కమ్యూనిస్టు కలలు కన్న సమ సమాజం ఏర్పడుతుందని అందరికీ చదువుకునే హక్కు అందరికీ ఆరోగ్యంగా జీవించే హక్కు అందరికీ న్యాయం పొందే హక్కు లభిస్తుందని ఆ రోజు కోసమే కమ్యూనిస్టులు ఉద్యమిస్తున్నారని అలాంటి కమ్యూనిస్టులకు ఓటర్లు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ఎవరితో పొత్తు ఉన్నా లేకపోయినా సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు గా నిలబడ్డ వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అండగా నిలబడాలని ఆయన కోరారుఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో

## బిఆర్ఎస్ లో చేరిన బీజేపీ కార్యకర్తలు

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: జనగామ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామ బిజెపి 13 వ బూత్ అధ్యక్షుడు శ్రీరాముల ప్రకాష్, బచ్చలి రాజు కార్యకర్తలు శ్రీరాముల యాదగిరి, మల్లం చంద్రం, బచ్చలి మల్లేశంలు కలిసి బిఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఎంబీబీఎస్ చదువుతున్న సాయి సుదీక్ష తండ్రి కి

### 46 వ నెల చెక్ ను అందజేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41 వ డివిజన్ గాంధీనగర్ కు చెందిన గద్దల అనిల్ కుమార్ కుమార్తె గద్దల సాయి సుదీక్ష కు ప్రతినెల 2000 వేల రూపాయల ప్యాకెట్ మనీ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ తరపున అందజేస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా సోమవారం రోజున గాంధీ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ విద్యార్థిని సాయి సుదీక్ష తండ్రి గద్దల అనిల్ కుమార్ కు 2000 వేల రూపాయల చెక్ ను అందజేసినట్లు మడిపెల్లి మల్లేష్ తెలిపారు అనంతరం మల్లేష్ మాట్లాడుతూ గత 45 నెలల నుండి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో ఈ నెలతో 92000 వేల రూపాయలు అందజేశామని మడిపెల్లి మల్లేష్ తెలిపారు ప్రతినెల ఎంతో బాధ్యతగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ కు సహకారం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులందరికీ సాయి సుదీక్ష తరపున మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు

## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా సర్పంచ్ అభ్యర్థి నీలం విజయలక్ష్మి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 8 కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నీలం విజయలక్ష్మి కి నీరుకుళ్ళ గ్రామ ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుంది. ఈ సందర్భంగా నీలం విజయలక్ష్మి రాజు మాట్లాడుతూ నీరుకుళ్ళ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తానని తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఆమె గ్రామ ప్రజలను అభ్యర్థించారు. తాగునీరు డ్రైనేజీ రోడ్ల విషయంలో విద్యార్థుల విద్య విషయంలో గ్రామానికి రావలసిన నిధుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహాయంతో ఎనలేని కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తానని ఆమె అన్నారు. నీరుకుళ్ళ గ్రామ ప్రజల నుండి నీలం విజయలక్ష్మి కి విశేష ఆదరణ లభిస్తుంది. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుత మహేందర్ మానగాని సాంబమూర్తి కిన్నెర ప్రేమ్ చంద్ కిన్నెర రాజేందర్ ఉడుత రాజేందర్ మానగాని రాకేష్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జర్నలిస్టు కృష్ణ ఇంటి చోరీ మిస్టరీ వీడింది

### పాత నేరస్తుడిపై పలు కేసులు ఏసీపీ లక్ష్మీనారాయణ



షాద్ నగర్. డిశంబర్ 8(ప్రజా గొంతుక)షాద్‌నగర్‌లో నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కొండే కృష్ణయ్య (కృష్ణ) ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. విలువ రూ. 8 లక్షల 62 వేల నగలు, నగదు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి ఒక బైక్, పలు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసినట్టు పోలీసులు వెల్లడించారు.సోమవారం షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ మీడియాకు వివరాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సీఐ విజయ్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.డిసెంబర్ 3న మధ్యాహ్నం 2 గంటల సమయంలో తాళం వేసి కృష్ణ, ఆయన భార్య భాగ్యలక్ష్మి చిన్నరేవల్లి గ్రామానికి వెళ్లగా, అప్పుడే గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లినట్టు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఏసీపీ వివరించారు.వికారాబాద్ జిల్లా రామయ్యగూడకు చెందిన కావలి సురేందర్ అలియాస్ బుడిగె శ్రీధర్ అలియాస్ ఎల్లయ్య, తాండూరు మండలం నారాయణపూర్‌కు చెందిన కర్నే నర్సింహులు తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్టు గుర్తించిన పోలీసులు, ఈ కేసులో కూడా వీరే నిందితులని తెలిపారు.మొత్తం రూ.62,000 నగదు, 3.2 తులాల బంగారు ఆభరణాలు, ఒక నల్లపూసల దండ చోరీ చేసినట్టు వెల్లడించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటుచేయగా, సీఐ విజయ్‌కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, డీఎస్ఐ శివారెడ్డి, క్రైమ్ బృందంలోని మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, సంతోష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ చాకచక్యంగా పనిచేసి కేసు ఛేదించినట్టు తెలిపారు.అత్యుత్తమంగా పని చేసిన ఈ బృందానికి ఉన్నతాధికారుల ద్వారా రివార్డులు అందజేస్తామని ఏసీపీ వెల్లడించారు.కరుడుగట్టిన నేరస్తుడే%ా%ప్రధాన నిందితుడు కావలి సురేందర్‌పై ఎల్‌బీ నగర్, మేడిపల్లి, సరూర్‌నగర్, చైతన్యపురి, భువనగిరి, బాలానగర్, చంద్రయన్‌గుట్ట, గద్వాల, విజయనగరం, వికారాబాద్, ఘట్‌కేసర్, సంగారెడ్డి, తిరుపతి, సైదాబాద్ తదితర పోలీస్‌స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయని ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎన్నోసార్లు జైలుకు వెళ్లి వచ్చిన రికార్డు ఉన్న సురేందర్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారుఎన్నికల వేళ శాంతి భద్రతల నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ, పోలీసులు వేగంగా కేసు ఛేదించడం ప్రశంసనీయం అని ఏసీపీ పేర్కొన్నారు.




### రేసులో కాంగ్రెస్ దే దూకుడు

## నిర్దవెల్లిలో భారీ జనసందడి

షాద్ నగర్. డిశంబర్ 8(మన సాక్షి గొంతుక)కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం సందడిగా సాగింది. కాంగ్రెస్ మద్దతుదారుడు భాస్కర్ గౌడ్‌కు ఉంగరం గుర్తుపై అధిక మెజారిటీతో విజయం సాధింపజేయాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రజలను కోరారు.గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమానికి మహిళలు, యువత, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావడంతో ప్రాంతం ఉత్సాహభరితంగా మారింది.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రతాప్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తమ పార్టీ లక్ష్యమని, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన రెండు ఏళ్లలో కాంగ్రెస్ ఎన్నడూ లేని విధంగా పల్లెసీమల్లో పురోగతి సాధించిందని అన్నారు. గ్రామానికి మరింత అభివృద్ధి చేకూరాలంటే భాస్కర్ గౌడ్‌ను గెలిపించి కాంగ్రెస్‌ను రేసులో ముందంజలో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా,క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

సత్తుపల్లి డిసెంబర్ 8 మన సాక్షి న్యూస్:ఘనంగా,క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో, సదా శివుని పేట గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణి, చేసిన పాస్టర్ ఇమ్మానియేల్.సమాజసేవే జీవిత లక్ష్యం సత్తుపల్లి మండలం సదాశివ పాలెం గ్రామంలో గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు కార్యక్రమం జరిగింది. సమాజసేవలో తన జీవితం కొనసాగతుంది అని, ఇమ్మానియేల్, అన్నారు.ప్రతి సంవత్సరం వృద్ధులుకు దుప్పట్లు వితంతులకు చీరలు పంచుతున్నారు మానవసేవే మాధవసేవ మరియు నిజమైన భక్తి అంటే ఇలాంటి వారికీ సహాయం చేయటమే అని అన్నారు గ్రామంలో చలివేంద్రం, ఏర్పాటు చేయటం మంచి నీరు బోరు వేయించటం ఇలాంటి గొప్పపనులు అనేకం చేస్తున్నారు ప్రతి ఒక్కరు బాగుండాలి అభివృద్ధి చెందాలనే ఆశ తనకు ఉందన్నారు లేమిలో కూడా సహాయం చేసే వారే గొప్పవారు అన్నారు.



## 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్ 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అవినీతి నిరోధక వారోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ లను,అవినీతి నిర్మూలన నినాదంతో కూడిన క్యూ ఆర్ కోడ్ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జవాబుదారితనంతో ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు.అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని,ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు అని,ఆ హక్కును లంచంతో కొనవద్దని,ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏసిబి డిఎస్పి వై.రమేష్,సీఐ బి. బాలాజీ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కుండే ఈశ్వరయ్యని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 08:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు. మాజీ సర్పంచ్ కావలి దశరథ మాట్లాడుతూ... గతంలో అభివృద్ధి అంటే ఏందో చేసి చూపించాం.. ఇప్పుడు కుండే ఈశ్వరయ్యని గెలిపించండి గ్రామ అభివృద్ధిని చేసుకుందామంటూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. గ్రామపంచాయతీ ఆఫీస్ తో పాటు గ్రామంలో 69 బోర్లకు గాను.. 59 బోర్లులలో నీళ్లు రావడం జరిగింది అదేవిధంగా ఏ కాలనీ అని చూడకుండా ప్రతి గల్లి గల్లి కి సిసి రోడ్లు మరియు గ్రామ దేవతల మందిరాలు, పీర్ల కోటాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అంతేకాకుండా కులమతాలకు అతీతంగా.. 60 గజాల ప్లాటు పట్టాలు అందజేయడం జరిగింది ఇప్పటివరకు దానిపై ఎవరు కూడా స్పందించలేదు.. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది ప్రతి పేదవాడికి 60 గజాల ప్లాటు వచ్చే విధంగా చూస్తాం ఇప్పటివరకు 50 కి పైగా ఇందిరమ్మ ఇల్లు గ్రామంలో ఇప్పించడం జరిగింది ఇంకా ముందుకు వచ్చి మేము కట్టుకుంటామంటే 150 ఇండ్లు కట్టుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఇండ్లు మంజూరు చేయిస్తాను.. నేను మాటలతో చెప్పే వ్యక్తిని కాదు పని ఏంటో చేసి చూపిస్తాను అని మాజీ సర్పంచ్ కావలి దశరథ తెలియజేస్తూ.. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుండే ఈశ్వరయ్యని గెలిపించవలసిందిగా గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేయడం జరిగింది



## పెండింగ్ వేతనాల కోసం

### డి.ఎం.అండ్.హెచ్.ఓ.డాక్టర్ శ్రీరామ్ కు వినతి

మనసాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):జాతీయ ఆరోగ్య మిషన్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు 3 నెలలుగా పెండింగ్ చెల్లించాలని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.శ్రీరామ్ కు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా డాటా ఆపరేటర్ రాజశేఖర్ మాట్లాడుతూ...తక్షణమే ఉద్యోగులకు రావలసిన 3 నెలల అనగా సెప్టెంబర్,అక్టోబర్ మరియు నవంబర్ పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని,హెల్త్ కార్డ్స్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు అమలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 10 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.డాటా ఎంట్రీ ఆపరేటర్లకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2021లో జీవో 60ను విడుదల చేశారు దాన్ని బేస్ చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 1195 జీవో ప్రకారం 19500 రూపాయలు ప్రతి ఒక్క డేటా ఎంట్రీ ఆపరేటర్ కు చెల్లించాలని అన్నారు.మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఉద్యోగులు ఇంటి కిరాయిలు,పిల్లల ఫీజులు,కుటుంబ పోషణ కష్టమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యల వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో 20 డిసెంబర్ 2025 నిరవధిక సమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని ఉద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ (డి.పి.ఓ) కోట,డి.డి.ఎం.శ్రీలత,ఏపీడెమోలజిస్ట్ స్నేహ,డాటా ఎంట్రీ ఆపరేటర్లు దుర్గారాజ్ గౌడ్,రాజశేఖర్,మహేష్,ప్రశాంత్,సంగీత,విజేత,మాధురి,మౌనిక మరియు తదితరులు పాల్గొన్నారు.



మన సాక్షి
గొంతుక
మంగళవారం09
డిసెంబర్2025

## హైదరాబాద్‌లో మరోదారుణహత్య..




మన సాక్షి గొంతుక డిసెంబర్ 8 హైదరాబాద్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాప్రా ప్రాంతం సాకేత్ కాలనీలో రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకట రత్నం(54) అనే వ్యక్తిని దారుణంగా హతమార్చిన గుర్తుతెలియని వ్యక్తులురివాల్వర్ తో కాల్పులు జరిపి, కత్తులతో దాడి చేసి అత్యంత కిరాతకంగా హత్య చేసి పరారైన గుర్తుతెలియని వ్యక్తులు స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. అక్కడే ఉన్న సిసి టీవీ కెమెరాలను పరిశీలించి ప్రత్యేక బృందంతో గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దళితులంటే చిన్న చూపు ఎందుకు
## మాజీ జెడ్పీటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం దళితులు అంటే ఎందుకు చిన్న చూపని మాజీ జెడ్పీటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి పనిచేస్తూ,జండా మోస్తూ, నిజాయితీగా సేవలు అందిస్తున్నామని, మా మీద కక్షపూరితంగా, పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నట్లు, పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వివిధ పత్రికల ద్వారా తెలపడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. మాల్ కేంద్రంలో ప్రత్యర్థులకు పార్టీ మద్దతు ఇస్తూ చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. యాచారం మండలంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో గ్రామాల వారిగా అనుకూలంగా ఉన్న వ్యక్తి పార్టీలతోని మద్దతు, పొత్తులు నడుస్తున్నాయి. ఇట్టి విషయాలు ఆలోచించకుండా దళితులమైన మా మీద నిందలు మోపి పార్టీ అధిష్టానానికి అబద్ధాలు చెప్పి, నిజా నిజాలు తెలుసుకోకుండా పార్టీ నుండి తొలగించడం అన్యాయమని దీనిని మేము ఖండిస్తున్నామని తెలిపారు. ప్రవర్తన పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉందని, ఈ విషయాలను పార్టీ పెద్దలు ఆలోచించి, అతనిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాచారం మండల దళిత జెడ్పీటిసిగా గెలిచిన రోజు నుండి చిన్న చూపు చూస్తూ వచ్చారని, ఆరోపించారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో మండల వ్యాప్తంగా గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఒక న్యాయం, మాల్ గ్రామంలో మరో న్యాయం అంటూ మండిపడ్డారు. నన్ను పార్టీ నుండి తొలగించడంతో చేతి సంకెళ్లు తెగిపోయినవని తెలిపారు. మాల్ గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఆధీనంలో పార్టీ కార్యకర్తలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ వారికి 6 వార్డు సభ్యులను కేటాయించారు. ఈ విషయంపై నిలదీసినందుకు నామీద కక్ష సాధింపు చర్యలు తీసుకున్నారు. త్వరలో నా నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు.





## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### కాపుల కనపర్తి గ్రామ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుల్లా అనూష

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి (సంగి నాగేందర్):వరంగల్ జిల్లా సంగెమ్ మండలం కాపుల కనపర్తి గ్రామ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తుల్లా అనూష పోటీలో ఉన్నారు.మార్పు జరగాలంటే మార్పు అనే మార్గం వైపు అడుగు వేస్తున్న పట్టుదల ఉన్న నాయకులకి పద్ధతి ఇవ్వండి.పాలకురాలు కాదు మీ సేవకురాలిగా పని చేస్తా,గ్రామ భవిష్యత్తు మన చేతుల్లో ఉంది.ఎస్సీ బిడ్డగా ఆశీర్వదించండి.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా,పత్రికా ప్రకటనలో సర్పంచ్ అభ్యర్థి తుల్లా అనూష మాట్లాడుతూ... పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కాళి ప్రసాద్,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దీవెనలతో గెలుస్తా అని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు చదువుకున్న యువతిని ఆశీర్వదిస్తారని నమ్మకం ఉంది.అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం.ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం
## ఎన్నికఅధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు మాధవరావు



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్ కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రెస్ క్లబ్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన ఈ సమావేశానికి మాజీ అధ్యక్షుడు పూదరి కుమార్ అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో ప్రెస్ క్లబ్ గత కార్యవర్గం చేసిన కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపట్టిన చర్చలు, సమస్యలు, పరిష్కారా లపై సమగ్ర నివేదికను సమర్పించారు. అనంతరం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునే ప్రక్రియను చేపట్టగా, సభ్యులంతా ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా మాధవరావును, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్ ను, కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్ ఎంపిక చేశారు. ఈ సందర్భం గా ఎన్నికైన అధ్యక్షుడు మాధవరావు మాట్లా డుతూ.. ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల భద్రత, సంక్షేమం కోసం అన్ని విభాగాలతో సమన్వయం చేస్తాము. మీడియా ప్రతిష్ఠను పెంపొందించే దిశగా నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఇండ్ల స్థలాలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ప్రతినిధులకు అవసరమైన వనరుల కల్పన వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం శ్యామ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పత్రికా స్వేచ్ఛ, భద్రత, ప్రాథమిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే చర్యలు తీసు కుంటాం. ప్రెస్ క్లబ్ కార్యకలాపాలను మరింత పారద ర్శకంగా నిర్వహిస్తాం. మాజీ అధ్యక్షుడు పూదరి కుమార్ మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ ఒక వేదిక మాత్రమే కాకుండా జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక అన్నారు. కొత్తగా ఎన్నుకున్న కార్యవర్గం సమర్థవంతంగా పనిచేస్తుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడిగా తగరపు శంకర్, నిట్టూరు జీవన్ బాబు, సుధాకర్ రావు, కె. ఎస్.వాసు, ఇజ్జి గిరి సమ్మయ్య, కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్, సంయుక్త కార్య దర్శి గా పైడాకుల బిక్షపతి, మామిడి కుమారస్వామి, మామి డి అశోక్, సురభి శ్రీధర్, ఆర్గనైజ్ సెక్రెటరీ గోలి సమ్మిరెడ్డి, కార్యదర్శులుగా దయానంద్ గాంధీ, కోలేటి భాస్కర్ రాం శంకర్, రాందేని సదానందం, పి.కిశోర్ యాదవ్, మాటేటి శ్రీనివాస్, కోలా లక్ష్మణ్, చింతిరెడ్డి, కొండార్ రెడ్డి,జి. రవీం దర్, పూసాల శ్రీధర్,కె. మనోహర్ రెడ్డి, వడ్డెప్లి దినేష్, తిరుపతి, బొల్లం మధుబాబు, మూల శంకర్, వరుణ్, రంగు శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశం లో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని కొత్తగా ఏర్పడిన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యులంతా చురుకైన పాత్ర పోషించి ప్రెస్ క్లబ్ను మరింత బలోపేతం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గొల్లపెల్లి మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి.




జగిత్యాల జిల్లా డిసెంబర్ 08 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం లోని గ్రామ ప్రజల కు ఎన్నికల సమయంలో వాట్సఅప్ లో గాని,ఇతర సోషల్ మీడియా లో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాక్యాలు చేయరాదు. రెచ్చగొట్టే మెసేజ్ లు పంపరాదు.అన్ని వాట్స అప్ గ్రూప్ లు ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫాంలు పోలీస్ వారి పర్యవేక్షణలో ఉంటాయి.ఓటర్స్ అందరూ తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయి అని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## ఊసరవెల్లి లాగా రంగుల మర్చే వ్యక్తి కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, డిసెంబర్ 08, (మనసాక్షి గొంతుక):ఊసరవెల్లి లాగా రంగులు మారుస్తూ పార్టీలు మారే వ్యక్తి కడియం అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి, కొండాపూర్, మల్కాపూర్ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సాగునీరు అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు. చిల్పూర్ మండలాన్ని సమగ్రాభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. కమిట్మెంట్ అంటే కడియం అని ప్రచారం చేసుకుంటున్నారని అసలు కమిట్మెంట్ అంటే ఏమిటని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని అన్నారు. ఊసరవెల్లి లాగా రంగులు మారుస్తూ పార్టీలు మర్చే వ్యక్తి కడియం శ్రీహరి అని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే ఆ గ్రామాల ప్రజలకు తమ నీలిమ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు చికిత్సకు ఆర్థిక సహాయక కోసం వినతి



జగిత్యాల జిల్లా డిసెంబర్ 08 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో చెందిన ఆర్టిస్ట్ వేములవాడ నరేష్ కుమారుడు ఆనారోగ్యంతో జగిత్యాల లోని సాయిరాం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు జగిత్యాలలో నయం కాకపోవడంతో మేరుగైన వైద్యం అందించాలని లేదంటే ప్రాణానికి ప్రమాదమని వైద్యులు తెలిపి వైద్యం కోసం హైదరాబాద్ లేదా వరంగల్ తరలించాలని డాక్టర్లు సూచించారు కానీ ఆర్థిక సమస్యలు దృష్ట్యా జగిత్యాల లోనే చికిత్స అందించాలని డాక్టర్ను తండ్రి నరేష్ వేడుకున్నాడు. బాబు చికిత్స కోసం మానవతవాదులు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాడు ఫోన్/జి పే 9908463251

### తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని
## విజయవంతం చేయాలి



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా:జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 9వ తేదీన తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు నిరసన సెగ



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ : అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జకు నిరసన సెగ తగిలింది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదని పలువురు గ్రామ మహిళలు ఎమ్మెల్యేను నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే సమాధానం చెప్పే ప్రయత్నం చేసినా వారు వినకపోవడంతో.. ప్రచారం మధ్యలోనే ఆయన వెళ్లిపోయారు.